www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 17 ఏప్రిల్ 2024

8 పేజీలు

ఏలూరు

పశ్చిమ గోదావరి

అభివాదం చేస్తూ.. పలకరిస్తూ..

నారాయణపురంలో చిన్నారిచే అక్షరాలు రాయిస్తూ



భీమవరం సభలో మాట్లాడుతున్న జగన్

37 కిలోమీటర్ల సాగిన సిఎం జగన్ రోడ్‌షో

నారాయణపురం నుంచి భీమవరం వరకు యాత్ర

సమస్యలపై పలువురు వినతులు

భీమవరం సభలో ప్రసంగమంతా సంక్షేమ పథకాలపైనే

చంద్రబాబు, పవన్‌పై తీవ్ర విమర్శలు

జిల్లా అభివృద్ధిపై నోరుమెదపని సిఎం

రాత్రికి తేతలిలోనే బస

బుధవారం బస్సు యాత్రకు విరామం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి/భీమవరం రూరల్

సిఎం జగన్ చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర మంగళవారం ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో దాదాపు 37 కిలోమీటర్ల మేర సాగింది. సోమవారం కృష్ణా జిల్లాలో బస్సు యాత్ర పూర్తి చేసుకుని హనుమాన్‌జంక్షన్, ఏలూరు, గుండుగొలను మీదుగా రాత్రి పది గంటలకు నారాయణపురం చేరుకున్న సంగతి తెలిసిందే. రాత్రికి సిఎం జగన్ అక్కడే బస చేశారు. మంగళవారం ఉదయం పది గంటల తర్వాత నారాయణపురం నుంచి బస్సుయాత్ర ప్రారంభమైంది. జగన్ బస చేసిన ప్రాంతంలో ముందుగా దెందులూరుకు చెందిన పలువురు నేతలు వైసిపిలో చేరారు. అనంతరం ప్రారంభమైన బస్సు యాత్ర రాచూరు, నిడమర్రు, గణపవరం, ఉండి మీదుగా భీమవరం చేరుకుంది. దారి పొడవునా వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సిఎం జగన్‌కు స్వాగతం పలికారు. రోడ్డు పొడవునా ఉన్న జనాలకు అభివాదం చేస్తూ మధ్యమధ్యలో బస్సు దిగి వారిని పలకరిస్తూ జగన్ యాత్ర సాగింది. జనం పెద్దఎత్తున రావడంతో ఉండి చేరుకునే సరికే దాదాపు 3.30 గంటలు దాటిపోయింది. జగన్ యాత్రలో పలువురు జనం తమ సమస్యలను పరిష్కరించాలని ఆయనకు వినతులు ఇచ్చారు. ఉంగుటూరు మండలంలో ఒక వైసిపి నేత కుమారునిచే అక్షరాలు దిద్దించి జగన్ ఆశీర్వదించారు. ఉండిలో కొద్దిసేపు విశ్రాంతి అనంతరం బయలుదేరి సాయంత్రం ఐదు గంటలకు భీమవరం బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు జగన్ చేరుకున్నారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సభకు అధ్యక్షత వహించారు. అనంతరం స్థానిక ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ జగన్‌కు ..6లో

అడుగంటిన చెరువులు

ఉండి నియోజకవర్గంలో దాహం కేకలు

నెలాఖరు వరకు వంతుల్లో నీటిని అందించాలని సర్పంచుల వినతి

పసర్లుగా మారిన అన్నయ్యకోడు పంటకాలువలో నీరు

ప్రజాశక్తి - కాళ్ల

ఒకవైపు ఎండల తీవ్రత పెరగడంతో తాగునీటి చెరువులు క్రమంగా అడుగంటుతున్నాయి. మరోవైపు గ్రామపంచాయతీ అధికారులు సార్వత్రిక ఎన్నికల్లో నిమగ్నమయ్యారు. డెల్టా కెనాల్ వ్యవస్థకు శివారున ఉన్న ఉండి నియోజకవర్గంలోని 70 గ్రామాల్లో 2.90 లక్షల మంది జనాభా నివశిస్తున్నారు. వెంకయ్య వయ్యేరు, పాత వయ్యేరు, ఉండి కెనాల్, జిఅండ్‌వి కాలువల నీరే ఆయా గ్రామాల్లో చెరువులను నింపడానికి ప్రధాన ఆధారం. ప్రస్తుతం ఎండ తీవ్రత పెరగడంతో మంచినీటి చెరువులు అడుగంటుతున్నాయి. ఆక్వా సాగు విస్తరణతో కాలుష్య సమస్య తీవ్రరూపం దాల్చింది. చుట్టూ నీరున్నా దప్పిక తీర్చుకోలేని దుస్థితి నెలకొంది. ప్రధానంగా పంట కాలువలకు నీటి సరఫరా నిలిపి వేయకముందే పరిస్థితి ఇలాగుంటే నిలిపివేసిన తర్వాత తాగునీటి కోసం ఎటువంటి దుస్థితి ఎదుర్కోవాలోనని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నెల 25 నాటికి పంట కాలువలకు నీటి సరఫరా నిలిపివేయనున్నారు. ఈలోపుగా చెరువులు నింపుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఇప్పటికే గ్రామ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో 25వ తేదీతో కాల్వలు కట్టేయకుండా నెలాఖరు వరకు వంతుల్లో నీటిని అందించాలని పలు గ్రామాల సర్పంచులు కోరుతున్నారు.

నియోజకవర్గంలో 86 మంచినీటి చెరువులున్నాయి. శివార్లలో మరో 39 చెరువుల నీటిని గ్రామస్తులు వాడకానికి ఉపయోగిస్తున్నారు. పంట కాలవలకు చేర్చి ఆక్వా చెరువులు తవ్వేశారు. చేపలు, రొయ్యల చెరువులకు ప్రత్యేకంగా మురుగుబోదెలు లేవు. ఆ చెరువుల్లోని కలుషిత నీటిని పంట కాలువల్లోకి వదిలేస్తున్నారు. ఫలితంగా కాల్వ నీరు కలుషితం కావడంతోపాటు చెరువుల్లోని నీరు కలుషితమై జనానికి ఆ నీరే దిక్కవుతోంది. ఎండల తీవ్రతకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు 54 మంచినీటి చెరువుల్లో నీటి నిల్వలు 50 శాతం వరకు తగ్గినట్లు అంచనా. ఇదే పరిస్థితి కొనసాగితే ఆయాప్రాంతాల్లో ఏ విధంగా ముందుకెళ్లాలనే దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. చెరువుల్లో నీరు కలుషితం కావడంతో ఆ నీటిని కుళాయిల ద్వారా పంచాయతీలు సరఫరా చేసినా వాడకానికి తప్ప దాహనికి వినియోగించుకోలేని దుస్థితి ఉంది. నిరుపేదలు తాగునీటిని కొనుగోలు చేయలేక కలుషిత నీటినే తాగి రోగాల పాలవుతున్నారు. అనేక గ్రామాల్లో చెరువులు అడుగంటడం, ఉన్న నీరుకాస్త రంగుమారి కలుషితం కావడంతో అనివార్యంగా నీటిని మార్చాల్సిన పరిస్థితి ఉంది. చెరువులను నింపుదామనుకున్నా ఎక్కడా అందుబాటులో నీరు లేకపోవడంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో పంచాయతీలు ఉన్నాయి. అధికారులు స్పందించి, ప్రత్యేక చొరవ చూపితే తప్ప చెరువులకు ..6లో

సివిల్స్‌లో మెరిసిన భానుశ్రీ

తొలి ప్రయత్నంలో 198వ ర్యాంకు - ప్రస్తుతం డిప్యూటీ కలెక్టర్ హోదాలో సేవలు

ప్రజాశక్తి - కాళ్ల

సంకల్పం, ఏకాగ్రతతో ప్రయత్నిస్తే సక్సెస్ సాధించడం కష్టం కాదని ఏలూరు జిల్లా డిప్యూటీ కలెక్టర్ గణేశ్న భానుశ్రీ లక్ష్మీఅన్నపూర్ణ ప్రత్యూష నిరూపించారు. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం సీసలికి చెందిన భానుశ్రీ ఏలూరు జిల్లాలో డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా విడుదలైన యుపిపిఎస్‌సి ఫలితాల్లో సివిల్స్‌లో 198వ ర్యాంకు సాధించి ఐపిఎస్‌కు ఎంపికయ్యారు. భానుశ్రీ 22 ఏళ్ల వయస్సులో గ్రూప్-1 పరీక్షలో తొలి ప్రయత్నంలోనే మొదటి ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి నిర్వహిస్తున్నారు. సివిల్స్ ఫలితాల్లో తొలి ప్రయత్నంలోనే 198వ ర్యాంకు సాధించి ఐపిఎస్‌కు ఎంపికయ్యారు. ఆమె తండ్రి గణేశ్న వెంకట రామాంజనేయులు భీమవరం డిఇఒ కార్యాలయంలో ఎపిఒగా పని చేస్తున్నారు. తల్లి ఉష గృహిణి. వీరికి భానుశ్రీ ఒక్కరే సంతానం. చిన్ననాటి నుంచి చదువులో చురుగ్గా రాణించేది. ఆమె ఇంటర్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. ఢిల్లీలో పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్‌లో డిగ్రీ చేశారు. భానుశ్రీ ఐపిఎస్‌కు ఎంపిక కావడం పట్ల ఆమె తల్లిదండ్రులు రామాంజనేయులు, ఉష, తాతయ్య తోట వెంకయ్య దంపతులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

తండ్రి ప్రోత్సాహంతో

ఇంజినీరింగ్ వంటి కోర్సులకు బదులుగా ఢిల్లీకి పంపి బిఎలో చేర్పించారు భానుశ్రీ తండ్రి. డిగ్రీ పూర్తవ్వగానే ..6లో

విలక్షణ తీర్పుల వేదిక.. కైకలూరు

మధ్యపేజీల్లో..

మారిన సిఎం జగన్ రాత్రి బస

8లో..

నిర్వాసితుల సమస్యలపై పోరాడేవారిని గెలిపించండి : సిపిఎం

8లో..

నామినేషన్ల ప్రక్రియ నిర్వహణకు సన్నద్ధం కావాలి

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

ఈ నెల 18వ తేదీ నుండి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నిర్వహణకు రిటర్నింగ్ అధికారులందరూ సర్వసన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న దృష్ట్యా అదే రోజు నుండి నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు తగిన సిబ్బందిని నియమించాలన్నారు. పోలింగ్ శాతం పెంచే దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. హోమ్ ఓటింగ్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ స్టేషన్‌కు రాలేని వృద్ధులు, విభిన్నప్రతిభావంతుల ఇళ్లకు వెళ్లి వారు హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అదనపు సిబ్బందితో బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం కమిషనింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ తదితర కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల నుండి మినహాయించిన కొన్ని శాఖల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన ఫారం-12లను వారికి అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్యతేజ, డిఆర్ఒ డి.పుష్పమణి, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

చినవెంకన్న ఆలయంలో హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ఏలూరు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీలు మంగళవారం ఉదయం ప్రమోద మండపంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ లెక్కించారు. ఈ హుండీల లెక్కింపు ద్వారా స్వామి వారికి గడిచిన 17 రోజులకు రూ.1,61,39,054 ఆదాయం వచ్చింది. అలానే భక్తుల కానుకల రూపేన 229 గ్రాముల బంగారం, 4 కేజీల 465 గ్రాముల వెండి, పాత రూ.500(8 నోట్లు), రూ.1000(2 నోట్లు), రూ.2 వేలు(19 నోట్లు), పలు దేశాల విదేశీ కరెన్సీ సైతం లభించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు తెలిపారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ఉంగుటూరు: మే 13న జరిగే ఎన్నికల్లో పోలింగు విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆర్ఒ ఖాజావలీ మంగళవారం నారాయణపురం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు. పోలింగు అధికారులు, ఇతర పోలింగు సిబ్బందికి విధులు, బాధ్యతలపై ట్రెయినీ మాస్టర్లు శీతాల సత్యనారాయణ, రాంబాబు, సిరిమామిళ్ల పెద్దిరాజు శిక్షణ ఇచ్చారు. నిడమర్రు, ఉంగుటూరు, భీమడోలు మండలాలకు సంబంధించి వివిధ శాఖలకు చెందిన 400 మంది ఉద్యోగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎఇఆర్ఒ కట్టా శివయ్య, ఎంఇఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రెండో రోజుకు గిరిజన మహిళ ఆందోళన

కొయ్యలగూడెం: ప్రేమించి నమ్మించి మోసం చేసిన సాయి ఇంటి ముందు కోడె రమ్య భారతి చేస్తున్న ఆందోళన రెండో రోజుకు చేరుకుంది. తనకు న్యాయం చేయాలని తన కుటుంబ సభ్యులతో కలిసి కన్నీటి పర్యంతం అవుతూ ఆందోళన కొనసాగించింది.

ఘనంగా వీరేశలింగం పంతులు జయంతి

చింతలపూడి: తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు వీరేశలింగం పంతులు స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చేయడమే కాక బాలికలకు పాఠశాలను ప్రారంభించాడని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం చింతలపూడి పట్టణంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి తెలుగు విభాగం ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా శ్రీనివాసరావు పూలమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కామవరపుకోట: సంఘసంస్కర్త, సామాజిక సంస్కరణల పితామహుడు కందుకూరి వీరేశలింగం పంతులు జయంతికి పలువురు కళాకారులు, సామాజిక సేవా కార్యకర్తలు, కవులు, రచయితలు, స్త్రీ మూర్తులు కందుకూరి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు సబ్బి కనకారావు, ప్రజానాట్య మండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ టివిఎస్ రాజు కందుకూరి జీవిత చరిత్ర వివరిస్తూ ఆయనకు ఘన నివాళులర్పించారు.

ఏలూరు అర్బన్: సర్ సిఆర్ రెడ్డి కళాశాల తెలుగు శాఖ, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా మంగళవారం 'కందుకూరి వీరేశలింగం జీవితం - సాహిత్యం' అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కెఎస్.విష్ణుమోహన్ విశిష్ట అతిథిగా పాల్గొని కందుకూరి చిత్రపటానికి పుష్పమాల సమర్పించి నివాళులర్పించారు. కందుకూరి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకులు బి.శంకర్, ఎస్.రవి కుమార్ పాల్గొన్నారు.

సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల యుటిఎఫ్ కార్యాలయంలో ఎన్నికల విధులు నిర్వర్తించు సహాయ పోలింగ్ అధికారులు(ఒపిఒ)గా నియమించబడిన సచివాలయ సిబ్బంది, సెకండరీ గ్రేడ్ టీచర్స్‌కి ఎన్నికల ట్రైనింగ్ మాస్టర్‌చే శిక్షణా కార్యక్రమం తహశీల్దార్ జి.రవికాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓటింగ్ సమయంలో అనుసరించవలసిన నియమాలు గురించి వివరించారు.

ఎస్‌సి, ఎస్‌టిలను మోసగించిన జగన్: రోషన్

చింతలపూడి : ఎస్‌సి, ఎస్‌టిలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని టిడిపి నియోజవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ విమర్శించారు. చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో ఉన్న శివాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రతిరోజు ఎస్‌సిలపై దాడులు జరుగుతున్నాయని, దళిత యువకుడిని శిరోమండనం చేసిన తోట త్రిమూర్తులకు జైలు శిక్ష పడటం స్వాగతిస్తున్నామని అన్నారు.

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చింతలపూడి

పెరిగిన ఉష్ణోగ్రతలు దృష్ట్యా వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్‌కె అబ్రా హుస్సేన్ సూచించారు. చింతలపూడి మండలం ఫాతిమాపురంలో నిర్వహించిన అవగాహన శిబిరంలో ఆయన మాట్లాడుతూ వృద్ధులు, గర్భిణులు, పిల్లలు అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి మూడు గంటల వరకు ఆరుబయట సంచరించకుండా ఉండాలన్నారు. ఎండ వేడి తగలకుండా కాళ్లకు చెప్పులు, గొడుగు, తెల్లటి కాటన్ వస్త్రాలు ధరించాలని తెలిపారు.

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 296/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
తొంటా రామారావు అండ్ అనదర్ **-ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: తొంటా రామారావు, S/o. ఆదియ్య, 4th బ్లాక్, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25-4-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారివీధి,
నరసాపురం-534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16-4-24 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 294/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
వెలగన సుభాషిణి అండ్ అనదర్ **-ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వెలగన సుభాషిణి, W/o. తిరుపతిరావు, డో.నెం. 7-20, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: తొంటా శ్రీనివాసరావు, S/o. రామారావు, డో.నెం. 4-125, 4th బ్లాక్, గగ్గిపర్రు, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25-4-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారివీధి, నరసాపురం-534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16-4-24 ఫోన్: 08814-274628

లెర్నింగ్ అచీవ్‌మెంట్ సర్వే తనిఖీ

ప్రజాశక్తి - కలిదిండి

ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన స్టేట్ లెర్నింగ్ అచీవ్‌మెంట్ సర్వే 2024 విధానాన్ని డిఇఒ ఎస్.అబ్రహం తనిఖీ చేశారు. ఎంఇఒ పిడుగు ప్రభాకర బాబుతో కలిసి ఆయన పలు పాఠశాలలను పరిశీలించారు. కలిదిండి, అవకూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులను తెలుగు, గణితం, ఆంగ్లంలలో ఏదైనా రెండు అంశములకు సంబంధించి 90 నిమిషముల పాటు నిర్వహించారు. ఈ విధానంలో విద్యార్థులు వెనుకబడిన అంశాలను, రాబోయే ఏడాదిలో అవలంభించవలసిన విధానపరమైన మార్పులను వివరించారు.

'జగన్‌ను మళ్లీ గెలిపించాలి'

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

నాయి బ్రాహ్మణులను ఆదుకొనే విధంగా వారి సంక్షేమం, అభివృద్ధికు కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని వైసిపి ఏలూరు ఎంఎల్‌ఎ ఆళ్ల నాని అన్నారు. మంగళవారం ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణుల సంఘం గౌరవ అధ్యక్షులు రంభ రాజా, జిల్లా అధ్యక్షులు చిట్టాబత్తుల శ్రీను, ప్రధాన కార్యదర్శి తాడివలస పవన్ కుమార్, కొండూరి రామచంద్రరావు, రంభ రమేష్ ఆధ్వర్యంలో నానికి మద్దతు తెలిపారు.

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 220/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
తొంటా పార్వతి అండ్ అనదర్ **-ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: తొంటా పార్వతి, W/o. నాగేశ్వరరావు, డో.నెం. 7-11, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: పజ్జూరి మోహన రాణి, W/o. రమేష్, డో.నెం. 19-5-11, 19th వార్డు, బంగారువారి చెరువు గట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25-4-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారివీధి, నరసాపురం-534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16-4-24 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 312/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
ఆరేపల్లి సీతారత్నం అండ్ అనదర్ **-ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: ఆరేపల్లి సీతారత్నం, W/o. శంకర్, డో.నెం. 4-31/7, 4th బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: తొంటా జ్యోతిలక్ష్మి, W/o. శ్రీనివాసరావు, డో.నెం. 25-11-4/1, 14th బ్లాకు, రామయ్య హోల్ స్ట్రీట్, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25-4-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారివీధి, నరసాపురం-534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16-4-24 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 298/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
దొమ్మేటి లక్ష్మి అండ్ అనదర్ **-ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: దొమ్మేటి లక్ష్మి, W/o. రామకృష్ణ, 4th బ్లాక్, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25-4-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారివీధి,
నరసాపురం-534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16-4-24 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 36/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
పజ్జూరి నీరజ అండ్ అదర్స్ **-ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: పజ్జూరి నీరజ, D/o. పజ్జూరి శ్రీనివాసరావు, డో.నెం. 4-25, 4th బ్లాక్, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: పజ్జూరి శ్రీనివాసరావు, S/o. మల్లేశ్వరరావు, డో.నెం. 4-25, 4th బ్లాక్, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-3: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, డో.నెం. 4-25, 4th బ్లాక్, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25-4-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారివీధి, నరసాపురం-534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16-4-24 ఫోన్: 08814-274628

డిగ్రీ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ఏలూరు అర్బన్: ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిగ్రీ చివరి సంవత్సరం అయిదవ సెమిస్టర్ ఫలితాలలో ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.గిరిబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం సాయంత్రం ఈ ఫలితాలు విడుదల అయ్యాయని, డిగ్రీ చివరి సంవత్సరం యూనివర్సిటీ పరీక్షల్లో మొత్తం 83 మంది విద్యార్థులు హాజరు కాగా 65 మంది ఉత్తీర్ణులై 78 శాతం ఉత్తీర్ణతా శాతం సాధించారని పేర్కొన్నారు.

18, 19 తేదీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉంగుటూరు: వేసవి మరమ్మతులు, నిర్వహణ నేపథ్యంలో పెదతాడేపల్లి 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి గ్రామాలకు ఈనెల 18, 19వ తేదీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జెపిబి నటరాజన్ ప్రకటనలో వెల్లడించారు. 18న ఉంగుటూరు, యర్రమళ్ల, చేబ్రోలు 33 కేవీ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో ఇళ్లకు, పరిశ్రమలకు విద్యుత్ నిలిపివేయనున్నామన్నారు. 19న శుక్రవారం నారాయణపురం, బాదంపూడి, వెల్లమిల్లి 33 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని, సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కాలువ నుంచి వృధాగా పోతున్న తాగునీరు

పట్టించుకోని అధికారులు

ముదినేపల్లి: తాగునీటి అవసరాల కోసం పంట కాలువలకు విడుదల చేసిన తాగునీరు పలుచోట్ల వృధాగా పోతుంది. ఇందుకు ప్రధాన కారణం తూములకు ఏర్పాటు చేసిన షట్టర్లకు లీకేజీలు ఉండడమే. నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. గ్రామాల్లోని మంచినీడి చెరువులన్నీ అడుగంటాయి. ఈ నేపథ్యంలో ఈనెల 8వ తేదీన మండలంలోని సిబి కెనాల్‌కు, 12వ తేదీన పోల్‌రాజు కెనాల్‌కు తాగునీటి అవసరాల కోసం అధికారులు రెండు కాలువలకు నీటిని విడుదల చేశారు. పంట కాలువలకు నీటిని సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన బ్రాంచి కాలువల తూములకు పలుచోట్ల షెట్టర్ ఏర్పాటు చేయలేదు. దీంతో నీరు వృధాగా బయటకు పోతుంది. మరమ్మతులు చేపట్టి నీటి వృధాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వృధాగా పోతున్న తాగునీరు

వెంటనే చర్యలు తీసుకుంటాం

ఎఇఇ వివి.కిషోర్

ఈ తూమును రైతులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ తూముకు షట్టర్ ఏర్పాటు చేయలేదు. ఈ ఆయకట్టుకు సంబంధించి డిపి వేరేచోట ఉంది. వెంటనే నీరు వృధాగా పోకుండా చర్యలు తీసుకుంటాం.

'ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు బుద్ధి చెప్పాలి'

కామవరపుకోట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చింతలపూడి ఓటర్లు వైసిపి, టిడిపి, బిజెపి పార్టీలకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చింతలపూడి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మువ్వల ఎస్తేర్ రాణి అన్నారు. ఈనెల 18వ తేదిన నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. చింతలపూడి నియోజకవర్గం పాలకుల నిర్లక్షం కారణంగా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈమె గతంలో బిఎస్‌పి పార్టీ నుంచి ఎంఎల్ఎ, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినట్లు తెలిపారు.

అలుపెరుగని పోరాటం పుస్తకావిష్కరణ

ఏలూరు అర్బన్: ప్రతీ తరం ఎమర్జెన్సీని ఎదుర్కోవలసిందేనా? అని ప్రశ్నించిన అలుపెరుగని పోరాటం పేరుతో ప్రబీర్ పర్కాయస్త జీవితంపై రచించిన పుస్తకాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ రావి గోపాలకృష్ణయ్య ఆవిష్కరించారు. సోమవారం సాయంత్రం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పివి.నరసింహారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో సదస్సుకు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఓరుగంటి శైలజ స్వాగతం పలికారు. ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అలుపెరుగని పోరాటం పుస్తకాన్ని పరిచయం చేశారు. ఈ దేవరకొండ వెంకటేశ్వర్లు, గుబ్బల నాగేశ్వర రావు, ఎస్ఎన్.కట్టా, పాల్గొన్నారు.

ముద్దాయిలకు పదేళ్ల జైలు శిక్ష

ఏలూరు స్పోర్ట్స్: యువతిపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.2,500 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చిన ఘటన ఏలూరు నగరంలో మంగళవారం చోటుచేసుకుంది. సంబంధిత వివరాల ప్రకారం పెదపాడు మండలం తాత ముప్పారు గ్రామానికి చెందిన వయోవతి తల్లిదండ్రులతో కలిసి జీవిస్తుంది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన సాకా శివ(25) యువతకి మాయమాటలు చెప్పి ప్రేమిస్తున్నానని వెంట పడ్డాడు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పలుమార్లు ఆ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరిగా 2021 ఆగస్టు 28వ తేదీన తల్లిదండ్రులు లేని సమయంలో అత్యాచారానికి పాల్పడడంతో విషయం యువతి అదే గ్రామంలో ఉంటున్న అత్తయ్యకు చెప్పింది. ఆమె శివను నిలదీయగా ఊరు వదిలి పారిపోయాడు. అదే రోజు యువతి తన అత్తతో కలిసి పెదపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై పెదపాడు పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ జ్యోతిబసు కేసు నమోదు చేయగా మంగళవారం తీర్పు వెలువడింది.

మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య

ఆకివీడు: మండలంలోని పెద్దకాపవరం శివారు కోల్లేరు తీర ప్రాంతంలో గడ్డి వాము వద్ద అనుమానాస్పద స్థితిలో ఒక యువకుడు మృతి చెందాడు. నిడమర్రు మండలం బావాయి పాలెం సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఒక ఎండు గడ్డి వాము వద్ద తెల్లవారుజామున చనిపోయి ఉన్న మనిషిని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిడమర్రు మండలం బావాయిపాలెంకు చెందిన గొర్లె దుర్గా ప్రసాద్(27)గా గుర్తించామని ఎస్ఐ నాగబాబు తెలిపారు. మతిస్థిమితం లేక కిరసనాయిల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.

రూ.500కే కంప్యూటర్

శిక్షణ అభినందనీయం: ఇరిగేషన్ డిఇ

ఏలూరు అర్బన్: కంప్యూటర్ కోర్సులలో రూ.500కే శిక్షణ కల్పిస్తున్న ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయం అని ఇరిగేషన్ డిఇ దేవరకొండ వెంకటేశ్వర్లు అన్నారు. పవర్ పేటలోని ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కంప్యూటర్ శిక్షణా కేంద్రంలో 28వ బ్యాచ్‌గా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మంగళవారం సర్టిఫికెట్లు ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమానికి శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ ఎం.లక్ష్మి స్వాగతం పలకగా కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కంప్యూటర్ పరిజ్ఞానం నేటి యువతరానికి, నిరుద్యోగులకు ఎంతో అవసరమని, యువతరం జీవితంలో ఏదో ఒక లక్ష్యం పెట్టుకొని దాన్ని సాధించడం కోసం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు డి.గణేష్ పాల్గొన్నారు.

In the Court of the Hon'ble Additional Senior Civil Judge, Eluru, West Godavari District

O.S. No. 97/2015

Between:
Jalipalli Venkateswara Rao & Others ...*Plaintiffs*

AND

Konakalla Venkata Swamy & others ...*Defendants*

NOTICE

To:

Defendant No.18:
Smt. Konakalla Adilakshmi, W/o. late Sarveswara Rao, Hindu, Female, aged 55 years, House wife, R/o. Chinthalapudi Nagara Palika, Chinthalapudi Mandal, Eluru District.

Defendant No.19:
Smt. Addanki Pushpavathi, W/o. Gangadhara Rao, Hindu, Female, aged 30 years, House wife, R/o. T.Narasapuram Village, T.Narasapuram Mandal, Eluru District.

Defendant No.20:
Smt. Konakalla Nageswara Rao, S/o. Dharmaraju, Hindu, Male, aged 55 years, Business, R/o. Chinthalapudi Nagara Palika, Chinthalapudu Mandal, Eluru District.

Defendant No.24:
Miryala Usha Rani, D/o. Jangala Siva Prasad, Hindu, Female, aged 35 years, House wife, R/o. Tiruvuru Bypass Road, Tiruvuru Mandal, Krishna District.

Defendant No.25:
Jangala Ravali, D/o. Siva Linga Prasad, Hindu, Female, aged 25 years, House wife, R/o. Tiruvuru Bypass Road, Tiruvuru Mandal, Krishna District.

Defendant No.26:
Jangala Siva Sai Kalyan, S/o. Siva Linga Prasad, Hindu, Male, aged 29 years, Business, R/o. Tiruvuru Bypass Road, Tiruvuru Mandal, Krishna District.

The Suit is filed by the plaintiffs for partition of items 1 to 4 of the plaint schedule properties into five equal shares by meets and bounds and to allot one such share to plaintiffs 1 to 9 and Defendants 6 to 12 and for partition of item No.5 of the plaint schedule property into ten equal share and to allot one such share to the plaintiffs and for other reliefs. As you are evaded to receive the notice, the Hon'ble Court has passed order to issue notice through paper publication. The suit stands posted to 25-04-2024 for your appearance. All of you have to attend to **on 25-04-2024 at 10.30 A.M.** in the above mentioned Honourable Court personally or through your counsel. Else, the Hon'ble Court will pass orders in your absence.

(By the order of the Court 25-03-3024)

Eluru **S.SARVESWARA RAO**
Dated: 15-04-2024 Advocate, Eluru

In the Court of the Hon'ble IVth Additional Civil Judge (Junior Division) (Exicise Court), West Godavari, Eluru

O.S. No. 422/2023

Between:
Sri Kagitha Veera Venkatesh Gowd and anothers ...*Petitioners/ Plaintiffs*

AND

Sri. Thonta Peddiraju and Others ...*Respondents/ Defendants*

D-4: Singavarapu Triveni, D/o. Singavarapu Veera Venkata Satyanarayana, Hindu, Female, age 34 years, H.No. 10-7-6/2, Satyanarayana peta, Eluru, Eluru District, Eluru JCJC.

D-5: Singavarapu Bhagyalakshmi, D/o. Singavarapu Veera Venkata Satyanarayana, Hindu, Male, age 32 years, H.No. 10-7-6/2, Satyanarayana peta, Eluru, Eluru District, ELuru JCJC.

పై నెంబర్ గ్రంథములో Plaint Schedule ఆస్తికి Absolute Owners గా Declare చేయమని మరియు Delivery ఇప్పించమని కోరుచూ దాఖలు చేసిన దావాలో మరియు I.A. 159/2023 D4, D5 ప్రతివాదులకు ఏమైనా అభ్యంతరము ఉన్న యెడల పై కోర్టు వారు ఎదుట **ది. 19-4-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారు ఎదుట స్వయంగా గాని, అడ్వకేటు గారు ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేని యెడల పరోక్షంగా ఆర్డర్ పాస్ చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

P.BHASKARA NARASIMHA MURTHY
Advocate, Eluru
Cell: 9848143125

ప్రకటన

In the Court of the Hon'ble Civil Judge (Senior Division) Tadepalligudem

I.A. 805/2023 in **O.S. 34/2023**

Between:
Pulla Srinivas ...*Plaintif*

AND

Koppineni Sudheer ...*Defendant*

To:
Koppineni Sudheer Kumar, S/o. Maheswara Rao, age 32, Hindu, Male, Business, D.No. 13-26-54, Near Old Missamma Hospital, Bhimavaram, W.G.Dist.,

పై నెంబరు గల పిటిషన్‌లో పైన తెలిపిన గౌరవ కోర్టు వారు మీకు సమన్లు జారీ చేసి మిమ్మల్ని కోర్టుకు హాజరు కావాలని ఆదేశించినప్పటికి, సదరు సమన్లను మీరు తీసుకోనందు వలన పైన తెలిపిన గౌరవ కోర్టు వారు ప్రత్యామ్నామంగా ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లను మీకు సర్వీసు చేయమని ఆదేశించియున్నారు. అందువలన మీకు తెలుపునది ఏమనగా పై నెంబరు కలిగిన సివిల్ కేసు ది. 30-4-2024వ తేదీకి వాయిదా పడియున్నది. ఆ దినమున అనగా **ది. 30-4-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పైన తెలిపిన గౌరవ కోర్టు వారి ముందు తప్పనిసరిగా హాజరు కావలెను. ఆవిధంగా హాజరు కాని యెడల గౌరవ కోర్టు వారు మిమ్ముల్ని ఎక్స్‌పార్టీ చేసి మీకు వ్యతిరేకంగా తీర్మానించెదరని యిందు మూలముగా మీకు తెలుపడమైనది.

(By Order of Hon'ble Civil Judge at Tadepalligudem in I.A. No. /2024, Dt. 29-03-2024)

పమ్మి వి.నాగ వీరభద్రుడు
తాడేపల్లిగూడెం అడ్వకేట్, తాడేపల్లిగూడెం
ది.15-4-2024 సెల్: 77023 11197

ప్రకటన

In the Court of the Hon'ble Civil Judge (Senior Division) Tadepalligudem

O.S. 34/2023

Between:
Pulla Srinivas ...*Plaintiff*

AND

Koppineni Sudheer ...*Defendant*

To:
Koppineni Sudheer Kumar, S/o. Maheswara Rao, age 32, Hindu, Male, Business, D.No. 13-26-54, Near Old Missamma Hospital, Bhimavaram, W.G.Dist.,

పై నెంబరు గల సివిల్ కేసులో పైన తెలిపిన గౌరవ కోర్టు వారు మీకు సమన్లు జారీ చేసి మిమ్మల్ని కోర్టుకు హాజరు కావాలని ఆదేశించినప్పటికి, సదరు సమన్లను మీరు తీసుకోనందు వలన పైన తెలిపిన గౌరవ కోర్టు వారు ప్రత్యామ్నామంగా ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లను మీకు సర్వీసు చేయమని ఆదేశించియున్నారు. అందువలన మీకు తెలుపునది ఏమనగా పై నెంబరు కలిగిన సివిల్ కేసు ది. 30-4-2024వ తేదీకి వాయిదా పడియున్నది. ఆ దినమున అనగా **ది. 30-4-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పైన తెలిపిన గౌరవ కోర్టు వారి ముందు తప్పనిసరిగా హాజరు కావలెను. ఆవిధంగా హాజరు కాని యెడల గౌరవ కోర్టు వారు మిమ్ముల్ని ఎక్స్‌పార్టీ చేసి మీకు వ్యతిరేకంగా తీర్మానించెదరని యిందు మూలముగా మీకు తెలుపడమైనది.

(By Order of Hon'ble Civil Judge at Tadepalligudem in I.A. No. /2024, Dt. 29-03-2024)

పమ్మి వి.నాగ వీరభద్రుడు
తాడేపల్లిగూడెం అడ్వకేట్, తాడేపల్లిగూడెం
ది.15-4-2024 సెల్: 77023 11197

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM

DISPUTE NO. 92 OF 2022

M/s. Kapil Chits (Kosta) Private Limited, D.NO.2-3-117, Ist Floor, Near Rajiv Gandhi Statue, Gandhichowk, Khammam Town & District, Represented by its Foreman, CH. Thirupathi Rao, S/o. Venkateswarlu, Age: 34 years, Occ: Foreman Of above.

...DISPUTANT

VERSUS

Mr. Meesala Raja, & 6 Others

To

Opponent No.3. Deta Ravi Kumar, S/O. Jacob, Age: 57 years, OCC: Manager, Tanuku Muncipality, R/ O.H.No.18-5-15, Main Road, Venkateswara Temple, Tanuku, West Godavari District.

Opponent No.4. Parangi Srimmanna rayana, S/O. Purna Chandra Rao, Age: 56 years, OCC: Sr. Asst.Nadigama Nagara panchayath, R/O.H.No.3-279/1, Ramalayam Street, Jaggayapeta, Krishna District.

Opponent No.6. Karuppaiah Bala Murugan, S/O. Karuppaiah Azhagan, Age: 33 years, OCC: Civil Engineer, the RANCO Cements Ltd, R/O.Q.No.E-22, KSR Nagar, RCL Colony, Jayanthipuram, Jaggaiahpeta, Krishna District.

....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 25,138/-** against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-04-2024 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM

DISPUTE NO. 218 OF 2020

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman,

...DISPUTANT

VERSUS

Mr. Soyam Naheswar Rao,& 6 Others

To

Opponent No.2. Komaram Jennababa, S/o.Pandu Dora, Age: 51 Years, Occ: ASSt., Admin Officer, LIC OF India, Sathupally, , Empl. Code:645341, R/o. H.No.5-443/2, Nethaji Nagar,11th Street, Bommoru, Rajahmundry Town and Mandal, West Godavari District.

...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 9,368=00** against you and others and where as the above Arbitration/ Dispute is posted to 07-05-2024 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

ప్రలోభాలకు గురి చేస్తే ఫిర్యాదు చేయాలి

తాడేపల్లిగూడెం రిటర్నింగ్ అధికారి చెన్నయ్య

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం : మాట్లాడుతున్న ఆర్‌డిఒ చెన్నయ్య

ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేలా మద్యం, గిఫ్టుల పంపిణీకి పాల్పడితే కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయాలని, సి విజిల్‌ను వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని, 25న నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ అని, 26న స్క్రూటీ చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టినా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయాలు చేసినా, మద్యం దాచినా, నగదు వంటి పంపిణీ చేసినా పీడీ యాక్టు ప్రయోగించి కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని వెల్లడించారు. రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను విధిగా పాటించాలని తెలిపారు. ఈ నెల 18 నుంచి పార్టీలు చేసే ఖర్చు అభ్యర్థుల ఖాతాలోకి జమవుతుందన్నారు. అదేవిధంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో రెండు ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, నగదు తీసుకెళ్తే తగు రసీదులను వెంట పెట్టుకోవాలన్నారు. రాజకీయ నాయకులు ప్రార్థనా మందిరాల్లో ప్రచారం చేస్తే చర్యలు తప్పమన్నారు. శ్రీరామనవమి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పండుగలకు, పెళ్లిళ్లకు అనుమతులు అవసరం లేదని అయితే తమకు సమాచారం అందిస్తే సరిపోతుందన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో నందమూరు, చిలకంపాడు వద్ద రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇవి కాకుండా నియోజకవర్గంలో 13 ప్రత్యేక బృందాలు తిరుగుతున్నాయని, తాడేపల్లిగూడెం ఎన్నికల రిటర్నింగ్ అధికారి చెన్నయ్య వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.మురళీకృష్ణ పాల్గొన్నారు.

నరసాపురం : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నామినేషన్ ప్రక్రియ 18వ తేదీ నుంచి మొదలవుతుందన్నారు. సిబ్బంది ఎన్నికల ప్రచారంపై నిఘా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్ఎస్ఎస్.ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ రమణరావు పాల్గొన్నారు.

ఏలూరు టౌన్ : ఎన్నికల విధుల్లో భాగంగా సిబ్బంది అప్రమత్తతతో పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్, దెందులూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.లావణ్య వేణి అన్నారు. పెదపాడు మండలం వట్లూరులోని రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు. పోలింగ్ సమయంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధి నిర్వహణపై సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దెందులూరు తహశీల్దార్ జితేంద్ర, పెదపాడు తహశీల్దార్ భవన్ నారాయణ, పెదవేగి తహశీల్దార్ సూర్యప్రభ పాల్గొన్నారు.

ఎంపీగా గెలిచి బాబుకు కానుక ఇస్తా

టిడిపి అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్

ప్రజాశక్తి - ఏలూరుసిటీ

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాలని టిడిపి ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ఏలూరు టిడిపి పార్లమెంటు కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఏలూరు ఎంపీగా గెలుపొంది చంద్రబాబు నాయుడుకు కానుక ఇస్తానని తెలిపారు. ఏలూరు జిల్లాలోని పోలవరం, చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టులను రానున్న ఐదేళ్లల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో కోడి కత్తి దాడి, ఇప్పుడు రాయి తగిలిందని, ముఖ్యమంత్రి జగన్ డ్రామా ఆడి సింపతీ పొందుదామని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి మహేష్ కుమార్‌కు ఢిల్లీ స్థాయిలో మంచి పరిచయాలు ఉన్నాయని, ఆయన గెలిస్తే ఏలూరు పార్లమెంట్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన ఏలూరు జిల్లా అధ్యక్షులు కటికలపూడి గోవింద్, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, నాయకులు పాల్గొన్నారు.

'ఎన్ని ఒత్తిళ్లొచ్చినా పోటీ నుంచి తప్పుకోను'

ప్రజాశక్తి - ముసునూరు

ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా తాను పోటీ నుంచి తప్పుకునేది లేదని, కార్యకర్తల అభీష్టం మేరకు స్వతంత్ర అభ్యర్థిగా ఈనెల 18వ తేదీన నామినేషన్ దాఖలుకు సిద్ధమవుతున్నానని మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆగిరిపల్లి మండలంలో ముద్దరబోయిన అభిమానుల ఆధ్వర్యంలో చిన్నా అగిరిపల్లి, తోటపల్లి, సర్నాల గొల్లగూడెం, సింగన్నగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల వెన్నెముకగా చెప్పే టిడిపి అధినాయకులు కష్టపడి పనిచేసిన బిసి నాయకులను వెన్నుపోటు పొడుస్తున్నారని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాలకు పార్టీ అండగా నిలుస్తుందని చెప్పే మాటలన్నీ మాటలకే పరిమితం అవుతున్నాయే తప్ప, చేతల్లో అవి కానరావడం లేదని తెలిపారు. నూజివీడు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా తాను నామినేషన్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో. గ్రామాల ప్రజలు నాయకులు అభిమానులు సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

ప్రజల మద్దతుతో అధికార పీఠం : బడేటి చంటి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ప్రచారం చేస్తున్న బడేటి చంటి

రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులదే విజయమని ప్రజా మద్దతుతో అధికార పీఠం దక్కించుకుంటామని టిడిపి ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బడేటి చంటి అన్నారు. తాజాగా ఏలూరు 31, 32 డివిజన్ల పరిధిలో నిర్వహించిన ప్రజా సంకల్పయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. పచ్చి అబద్ధాలు, మోసాలతో అన్నివర్గాల వారినీ ఇబ్బందులకు గురిచేస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డి వలలో మరోసారి పడేందుకు ప్రజలు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అకస్మాత్తుగా కమ్ముకున్న జగన్మాయ నుంచి బయటపడేందుకు ప్రజలంతా ఏకమై రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రజలందరినీ కలుస్తూ, వారికి భవిష్యత్తుపై భరోసా కల్పిస్తూ వస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో సిఎం జగన్ పరిపాలన చూస్తే వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. ప్రజలు జగన్‌ను నమ్మే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనతో విసుగు చెందిన ప్రజలు కూటమిని ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని చంటి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా శ్రీనివాస్

ప్రజాశక్తి - ఏలూరుసిటీ

ఏలూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా కొండపల్లి శ్రీనివాస్ పోటీ చేయనున్నట్లు ఆయన మంగళవారం లేడీస్ లయన్స్ క్లబ్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సంఘ సేవకుడిగా సామాజిక ఉద్యమ నాయకుడిగా సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో మమేకమైన అనుభవం తనకు ఉందన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో పీజీ, పిహెచ్‌డి కోర్సులు అభ్యసిస్తున్న కాలంలోనే విద్యార్థి నాయకుడిగా అనేక విద్యార్థి ఉద్యమాలు, సామాజిక ఉద్యమాలు, సంఘ సేవా కార్యక్రమాలు చేపట్టిన అనుభవం ఉందన్నారు. తాను ఏలూరు జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నందున అభివృద్ధి చేసే ఉద్దేశంతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడానికి పార్లమెంట్ మెంబర్‌గా గెలిచి తన గొంతు వినిపించే ఉద్దేశంతోనే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కాపుదాసి రవికుమార్, బహుజనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు గౌతమ్ సిద్దార్థ్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

విలక్షణ తీర్పుల వేదిక..

కైకలూరు..

ప్రజాశక్తి - కైకలూరు

16వ శతాబ్దానికి పూర్వపు చరిత్ర కలిగిన వేంగీచాళుక్యుల రాజధాని ప్రాంతంగా విలసిల్లిన కైకలూరు ప్రాంతం రాష్ట్రంలోనే ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పర్యాటక ప్రాంతం కొల్లేరు సరస్సు ఈ నియోజకవర్గంలోనే ఉంది. 1952 నుంచి ఇక్కడ జరిగే ఎన్నికలు కృష్ణా జిల్లా కేంద్రంగా జరుగుతున్నాయి. జిల్లాల విభజన అనంతరం నేడు ఏలూరు జిల్లా కేంద్రంగా 2024 ఎన్నికలకు సిద్ధమైంది. ఏలూరు జిల్లాలోని కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉన్నాయి. వీటిలో అత్యధిక వరి సాగు చేస్తున్న ప్రాంతమైన ముదినేపల్లి, అత్యధిక ఆక్వాసాగు చేస్తూ దేశానికి, రాష్ట్రానికి అధిక తలసరి ఆదాయంతో రికార్డులకెక్కిన కలిదిండి, మండవల్లి, కైకలూరు మండలాలు ఉన్నాయి. కైకలూరు, మండవల్లి మండలాల్లో కొల్లేరు సరస్సు విస్తరించి ఉంది.

ఆదాయంలో ఘనం.. అభివృద్ధిలో శూన్యం..

ఆక్వా ద్వారా అధిక ఆదాయాన్ని అర్జించి పెడుతున్న కైకలూరు ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కొల్లేటి మంచినీటి సరస్సు ఉన్నప్పటికీ ఇక్కడ ప్రజలకు గుక్కెడు తాగునీరు కరువు. ప్రకాశం బ్యారేజీ నుంచి సరఫరా అయ్యే నీరు కాలువలకు శివారు ప్రాంతం కావడం, చేపలు.. రొయ్యల చెరువుల వల్ల మంచినీటి వనరులు కలుషితం కావడం తాగునీటి సమస్యకు కారణాలుగా

రసవత్తరంగా సాధారణ ఎన్నికలు

ఉన్నాయి. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ సమస్యకు పరిష్కారం లభించడం లేదు. డెల్టాకు శివారు కావడంతో ఎగువ నుంచి వర్షపు నీరు, మురుగునీరు నియోజకవర్గం నుంచే ఉప్పుటేరు ద్వారా సముద్రంలో కలుస్తోంది. దీంతో

డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీటి సమస్య ఉంది. రోడ్లు మన్నికగా వేయకపోవడం.. డెల్టా భూమి కావడం వల్ల ఇక్కడి రోడ్లు తరచూ పాడవుతున్నాయి. దీంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వైద్య సేవలకు ఈ నియోజకవర్గం శివారే. కొల్లేరు ప్రాంతంలోని ప్రజలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారు. పర్యాటక అభివృద్ధి ఊసే లేదు. ఆక్వా సాగు వల్ల ఇక్కడ ఆదాయం ఘనంగా ఉంది.. గాని అభివృద్ధి మాత్రం ఆశించిన స్థాయిలో లేదనే చెప్పాలి.

నాటి నుంచి నేటి వరకూ..

సంవత్సరం	విజేత	పార్టీ	ప్రత్యర్థి	పార్టీ
1952	ఎవి.సుబ్రహ్మణ్యం	కాంగ్రెస్	ఎపిసి.రావు	సిపిఐ
1955	కమ్మిలి అప్పారావు	కాంగ్రెస్	ఎపిసి.రావు	సిపిఐ
1962	కమ్మిలి అప్పారావు	కాంగ్రెస్	ఎపిసి.రావు	సిపిఐ
1967	సి.పాండురంగారావు	స్వతంత్ర	కమ్మిలి అప్పారావు	కాంగ్రెస్
1972	కె.మంగతాయారు	కాంగ్రెస్	ఎ.జర్మయ్య	స్వతంత్ర
1978	కనుమూరి బాపిరాజు	స్వతంత్ర	ఎస్.నాగేశ్వరరావు	కాంగ్రెస్
1983	కనుమూరి బాపిరాజు	కాంగ్రెస్	కెవి.రావు	టిడిపి
1985	కనుమూరి బాపిరాజు	కాంగ్రెస్	పి.ఆదినారాయణమూర్తి	టిడిపి
1989	కనుమూరి బాపిరాజు	కాంగ్రెస్	వై.రాజారామచంద్ర	టిడిపి
1993 (ఉ.ఎ)	వై.రాజారామచంద్ర	టిడిపి	ఎన్.వెంకట్రామరాజు	కాంగ్రెస్
1994	ఎన్.వెంకటరామరాజు	కాంగ్రెస్	వై.రాజారామచంద్ర	టిడిపి
1999	వై.రాజారామచంద్ర	స్వతంత్ర	జి.విజయనిర్మల	టిడిపి
2004	వై.రాజారామచంద్ర	కాంగ్రెస్	కమ్మిలి విఠల్‌రావు	టిడిపి
2009	జి.వెంకటరమణ	టిడిపి	వై.రాజారామచంద్ర	కాంగ్రెస్
2014	కామినేని శ్రీనివాస్	బిజెపి	పుప్పాల రామప్రసాద్	వైసిపి
2019	దూలం నాగేశ్వరరావు	వైసిపి	జి.వెంకటరమణ	టిడిపి

ఎన్నికలు ఇలా..

1952 నుంచి ఇక్కడ జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలను పరిశీలిస్తే ఇప్పటివరకూ 16 సార్లు ఎన్నికలు జరిగాయి. 9 సార్లు కాంగ్రెస్, మూడుసార్లు స్వతంత్రులు, రెండుసార్లు టిడిపి, ఒకసారి బిజెపి, ఒకసారి వైసిపి విజయం సాధించాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులను కాదని స్వతంత్రులకు పట్టం కట్టిన చరిత్ర ఇక్కడి ఓటర్లది.

కమ్మిలి అప్పారావు ఆయన సతీమణి మంగతాయారమ్మ ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలుగా పనిచేశారు. నాలుగు సార్లు ఎంఎల్ఎ గెలిచిన చరిత్ర కనుమూరి బాపిరాజుది. అయితే కాంగ్రెస్, ఇండిపెండెంట్, టిడిపి తరపున పోటీ చేసి గెలిచిన ఏకైక అభ్యర్థి ఎర్నేని రాజా రామచందర్‌ది. కొల్లేరు ప్రాంతానికి చెందిన ప్రత్యేక సామాజిక తరగతి వడ్డీలకు చెందిన జయమంగళ వెంకటరమణ 2009లో టిడిపి తరపున పోటీ చేసి ఎంఎల్ఎగా విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన వైసిపి ఎంఎల్‌సిగా కొనసాగుతున్నారు. బిజెపి, టిడిపి పొత్తులో భాగంగా 2014లో జరిగిన ఎన్నికల్లో కామినేని శ్రీనివాసరావు విజయం సాధించి విభజన ఆంధ్రప్రదేశ్‌కు మొదటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఆయన బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా బరిలో ఉన్నారు. వైసిపి తరపున మాజీ ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు పోటీలో ఉండగా, కాంగ్రెస్‌కు దళిత నాయకులు బొడ్డు నోబుల్ పోటీలో ఉన్నారు. మరి విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

మంత్రులు వీరే

ఇక్కడ నుంచి నాలుగుసార్లు విజయం సాధించిన కనుమూరు బాపురాజు మంత్రిగా కూడా పనిచేశారు. ఎక్సైజ్ శాఖా మంత్రిగా పని చేస్తూ ఆరోపణలు రావడంతో పదవికి రాజీనామా చేశారు. అనంతరం ఆయన ఇక్కడ నుంచి పోటీకి దూరమయ్యారు. తర్వాత 2014లో బిజెపి తరపున ఎంఎల్ఎగా గెలుపొందిన కామినేని శ్రీనివాస్ చంద్రబాబు హయాంలో మంత్రిగా పని చేశారు.



ఎన్నికలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి

ప్రజాశక్తి - ఆచంట

నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా, ఓటు హక్కు స్వేచ్ఛగా ఉపయోగించుకునేలా అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పర్యాటక రీజనల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఏ రాజకీయ పార్టీలైనా నిబంధనలకు లోబడి నడవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియోజకవర్గంలో సీజర్, ఎన్ కోర్టు మేనేజ్మెంట్ అనుమతులు, సి విజిల్ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏ ఒక్కరూ రూ.50 వేలకు మించి తమ వద్ద ఉంచుకోవద్దన్నారు. పెద్ద మొత్తంలో నగదు ఉంటే తగు ఆధారాలు అధికారులకు చూపాలన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ సజీవుగా సాగించేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో సిద్ధాంతం వద్ద చెక్ పోస్ట్ ద్వారా నిత్యం తనిఖీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఐపి శెట్టి, డిప్యూటీ తహశీల్దార్లు రాంప్రసాద్ రాజు, సుగుణ సంధ్య, పి.నాగిరెడ్డి పాల్గొన్నారు.

తణుకురూరల్: స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని చర్యలూ తీసుకున్నామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి బివి.రమణ తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. ఉదయం 11 గంటల తరువాత, మధ్యాహ్నం 3 గంటల లోపు స్వీకరించబడతాయన్నారు. సెలవు దినాల్లో నామినేషన్లు స్వీకరించబడవని తెలిపారు. నామినేషన్లు చివరి తేదీ 25 అని, 26వ తేదీ నామినేషన్లు పరిశీలన జరుగుతుందన్నారు. పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని తెలిపారు. 29వ తేదీ వరకూ నామినేషన్ల ఉపసంహరణ, అదేరోజు ఎవరైతే ఎన్నికల పోటీలో నిలబడతారో వారి జాబితా మధ్యాహ్నం 3.00 గంటల తరువాత ప్రకటిస్తామన్నారు. మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందని, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి అన్ని రాజకీయ పార్టీల వారికి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

ఏలూరులో కాంగ్రెస్ ఎంపీ, సిపిఐ ఎంఎల్ఎ అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ప్రచారం చేస్తున్న లావణ్య, బండి వెంకటేశ్వరరావు

భారతదేశ లౌకిక వ్యవస్థను కాపాడడానికి కాంగ్రెస్ ఏలూరు ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్యను, సిపిఐ ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ 44, 45 డివిజన్లలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నగరంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణం స్వాధీన పర్చడానికి కృషి చేస్తామన్నారు. ఏలూరు కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు అన్ని రకాల వైద్యం అందుబాటులో ఉండేలా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ల ప్రసాద్, ఉప్పులూరి రవి, సిపిఎం నాయకులు పి.కిషోర్, బి.సోమయ్య, జె.గోపి, ఎం.ఇసాక్, జి.కోటేశ్వరరావు, మీసాల సత్యం, అల్లం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చింతలపూడి : 2024 ఎన్నికల్లో ఇండియా వేదికను గెలిపించాలని కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి ఉన్నమట్ల ఎలిజా అన్నారు. పట్టణంలో పార్టీ కార్యాలయం వద్ద టిడిపి నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. 2024లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు, మండల అధ్యక్షుడు విస్సాంపల్లి సుందర్రావు, మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలగ రవికుమార్ పాల్గొన్నారు.

నరసాపురం: షర్మిల నాయకత్వంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని కాంగ్రెస్ నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి కానూరి ఉదయ భాస్కరకృష్ణ ప్రసాద్(బుజ్జి) అన్నారు. మంగళవారం పట్టణంలోని మొగల్తూరు రోడ్డు లోని జాతీయ రహదారి వెంబడి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెన్షన్, గృహలక్ష్మి పథకాలు అమలు చేస్తామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మల్లిపూడి శ్రీనివాస్, ముస్కోడి సాల్మన్, సాధనాల చిన్న, సోడదాసి శ్రీధర్, కె.అమర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గణపవరం

సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం కార్యకర్తల ఉంగుటూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. మంగళవారం పిప్పర ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశానికి సిపిఎం మండల కార్యదర్శి పి.నరసింహమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లింగరాజు మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న ఎన్‌డిఎ కూటమిని ఓడించాలన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికలు మతోన్మాద ఎన్‌డిఎ కూటమికి లౌకిక వాద ఇండియా వేదికకు మధ్య జరుగుతున్నాయన్నారు. మోడీ అధికారంలోకొచ్చాక సామాన్యులు మోయలేని విధంగా ధరలు పెంచి కార్పొరేట్లకు లక్షల కోట్లు ఆదాయం కల్పిస్తున్నారని విమర్శించారు. సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా నాయకులు జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మోడీని గద్దె దింపడమే సిపిఎం కార్యకర్తల తక్షణ కర్తవ్యం అన్నారు. మోడీని ఓడించకపోతే రానున్న రోజుల్లో దేశ ప్రజలకు రక్షణ, ఉపాధి లేకుండా పోతుందన్నారు. కాంగ్రెస్ ఏలూరు ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్యను, కాంగ్రెస్ ఉంగుటూరు ఎంఎల్ఎ అభ్యర్థి పాతపాటి హరికుమార్ రాజు ను గెలిపించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో సిపిఎం ఉంగుటూరు మండల నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, సిపిఎం భీమడోలు మండల నాయకులు కట్టా భాస్కరరావు, సిపిఎం గణపవరం మండల నాయకులు మేడిశెట్టి పెంటారావు, నరాలశెట్టి రామకృష్ణ, ఎస్.సంజీవిరావు పాల్గొన్నారు.

తణుకులో రాధాకృష్ణ సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - తణుకు

ఓట్లు అభ్యర్థిస్తున్న రాధాకృష్ణ సతీమణి కృష్ణ తులసి

టిడిపి తణుకు ఎంఎల్ఎ అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ తరపున ఆయన సతీమణి కృష్ణతులసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 19వ వార్డులో ఆమె ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఓటమి పాలవ్వడం ఖాయమన్నారు. జగన్ పరిపాలన ఐదేళ్లలో హిట్లర్ పాలనను తలపిస్తోందన్నారు. పట్టణంలో ఏ వీధికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపర్చాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలతో ముఖ్యంగా మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారని, జీవనం భారంగా మారిందని చెప్పారు. తణుకు గడ్డమీద రాధాకృష్ణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, గండి రామకృష్ణ, దూలం విక్రమ్, మాజీ కౌన్సిలర్లు దూరం చిట్టి పాప, కొప్పోలి ఇందిరాదేవి, తణుకు రేవతి, పితాని సత్యదేవి, కొండేటి విజయ, తెలగ రెడ్డి లక్ష్మి పాల్గొన్నారు.

తీరప్రాంత గ్రామాలను అభివృద్ధి చేస్తా

జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్

ప్రజాశక్తి - నరసాపురం

తీరప్రాంతం గ్రామాలను అభివృద్ధి చేస్తామని జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ అన్నారు. మండలంలోని పెదమైనవానిలంక గ్రామంలో 'మన కోసం మన నాయకర్' కార్యక్రమం నిర్వహించారు. నాయకర్ సతీమణి సునీత, సోదరుడు బొమ్మిడి సునీల్ నాయకర్, టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి పొత్తూరి రామరాజుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, వలవల నాని, వాతాడి కనకరాజు, అందే దొరబాబు, బళ్ల హనుమంతు, మైలా వసంతరావు, మైల శివ పాల్గొన్నారు.

నరసాపురం : పట్టణంలోని 27వ వార్డులో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించారు. జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ కుమార్తె బొమ్మిడి శ్రీయ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గ్లాస్ గుర్తుకు ఓటేసి తన తండ్రిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేకల సతీష్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఘంటా కృష్ణ పాల్గొన్నారు.

ఆకివీడు : ఇంటింటా రాంబాబు ఇంటింటా టిడిపి కార్యక్రమాన్ని ఎంఎల్ఎ మంతెన రామరాజు నిర్వహించారు. ఆ పార్టీ అభ్యర్థి ఎవరో పూర్తిస్థాయిలో తేలకపోవడంతో నియోజకవర్గం అంతా సందిగ్ధంలో ఉండగానే రామరాజు రెండు రోజులుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 22న తాను ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యర్థి ఎవరైనా విజయం నాదే : శివ రామరాజు

ఉండి: ప్రత్యర్థి ఎవరైనా విజయం తనదేనని ఉండి స్వతంత్ర అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. మంగళవారం ఉండిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. వరుసగా రెండు సార్లు ఉండి ఎంఎల్ఎగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లానని, శివ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని తెలిపారు. తర్వాత ప్రజా సమస్యలపై స్థానిక ఎంఎల్ఎ పట్టించుకోకపోవడంతో నియోజకవర్గంలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. నియోజకవర్గంలో ఉన్న స్థితిగతులపై పూర్తి అవగాహన ఉందని వచ్చే ఎన్నికల్లో ప్రత్యర్థి ఎవరైనా తప్పకుండా భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు సాగిరాజు సాంబశివరాజు, గేదెల జాన్, నడింపల్లి వెంకటరాజు, చెన్నంశెట్టి బాబి, మోపిదేవి శ్రీనివాస్ ఉన్నారు.

తేతలి చేరుకున్న బస్సు యాత్ర

అభివాదం చేస్తూ.. పలకరిస్తూ..

(మొదటి పేజీ నుంచి)

తగిలిన రాయి ఘటనపై మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మీరెంతో ఈ పేద ప్రజలకు అవసరమని, మీపై ఇలాంటి రాజకీయాలు చేయడం చాలా బాధిస్తుందన్నారు. తర్వాత సిఎం జగన్ మాట్లాడారు. సభలో జగన్ ప్రసంగమంతా సంక్షేమ పథకాలపైనే సాగింది. వైసిపి గెలిస్తేనే పథకాలు కొనసాగుతాయని, చంద్రబాబు వస్తే పథకాలు, సచివాలయం వంటి వ్యవస్థలన్నీ రద్దవుతాయని పదేపదే చెప్పారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలకు సంబంధించిన మేనిఫెస్టో చదువుతూ వీటిలో ఏమైనా అమలయ్యాయా అంటూ జనాలను ప్రశ్నించారు. చంద్రబాబువి మోసపూరిత రాజకీయాలని విమర్శలు గుప్పించారు. జగన్ ఒంటరి కాదని, ప్రజాబలం ఉందని, ప్రజాబలం లేని చంద్రబాబు, దత్తపుత్రుడు, ఆయన వదిన, కాంగ్రెస్ దండయాత్రగా వస్తున్నాయన్నారు. మీ కుటుంబానికి మంచి జరిగిందా లేదా అని ఆలోచించి ఓటు వేయాలని జనాన్ని కోరారు. చంద్రబాబు చెబుతున్న అభివృద్ధి అంతా బోగస్ అని, ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధితో దేశంలో ఐదో స్థానంలో ఉన్నామన్నారు.

జిల్లా అభివృద్ధి నోరు మెదపని సిఎం

గడిచిన ఐదేళ్ల పాలనలో జిల్లాకు ఇచ్చిన హామీలపైగాని, జిల్లా అభివృద్ధి గురించిగాని సిఎం జగన్ తన ప్రసంగంలో ఒక్క మాట కూడా మాట్లాడలేదు. గత ఎన్నికల్లో ఇదే భీమవరం సభలో తాగునీటి కోసం వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తానని, టిడ్కో ఇళ్ల రుణాలన్నీ రద్దు చేస్తానని నాడు ప్రతిపక్ష నేతగా జగన్ హామీ ఇచ్చారు. ప్రస్తుత సభలో వాటి ప్రస్తావన ఎక్కడా రాలేదు. ఒకవేళ గెలిస్తే జిల్లాకు సంబంధించి ఎటువంటి అభివృద్ధి చేస్తారు.. భీమవరం నియోజకవర్గానికి సంబంధించి ఏం చేస్తారనే అంశాలపైనా ఎటువంటి హామీలూ ఇవ్వలేదు. జిల్లా గురించి ప్రస్తావించకపోవడంపై జనాల్లో చర్చనీయాంశమైంది.

అభ్యర్థుల పరిచయం

నర్సాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను పరిచయం చేస్తూ ఈమె అతి సామాన్యురాలని, ఆమెను గెలిపించాలని జగన్ కోరారు. భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్‌ను పరిచయం చేస్తూ లోకల్ హీరో, మంచివాడు, సౌమ్యుడు అన్నారు. తాడేపల్లిగూడెం అభ్యర్థి కొట్టు సత్యనారాయణను చూపిస్తూ మాట కటువ, మనస్సు మంచిదని తెలిపారు. ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు మంచివాడు, జెంటిల్‌మెన్ అంటూ ప్రశంసించారు. ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి పివిఎల్.నరసింహరాజు మంచివాడన్నారు. పాలకొల్లు ఎంఎల్ఎ అభ్యర్థి గుడాల గోపీ మంచి చేస్తాడన్నారు. తణుకు ఎంఎల్ఎ అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావు మనిషి గంభీరం.. మనస్సు మంచిదన్నారు. నర్సాపురం ఎంఎల్ఎ అభ్యర్థి ప్రసాదరాజు తనకు మంచి స్నేహితుడని, మంచివాడని అన్నారు.

వైసిపి శ్రేణుల్లో ఉత్సాహం

ఉంగుటూరు: సిఎం జగన్ బస్సు యాత్ర ఉంగుటూరు నియోజకవర్గ వైసిపి నేతలు, కార్యకర్తల్లో ఉత్సాహన్ని నింపింది. జగన్ మంగళవారం ఉదయం 10.30 వరకూ నారాయణపురంలో తనను కలిసిన మంత్రులు, ఎంఎల్ఎలు, ఇతర ప్రజాప్రతినిధులతో సమాలోచనలు చేశారు. దెందులూరు నియోజకవర్గం నుంచి పలువురు టిడిపి నేతలను వైసిపిలోకి ఆహ్వానించారు. బస ప్రదేశానికి ఉదయం నుంచే వైసిపి నేతలు, కార్యకర్తలు చేరుకున్నారు. అనంతరం 10.30 గంటలకు బస్ యాత్ర బయల్దేరింది. నారాయణపురానికి చెందిన వైసిపి నేత ఉండ్రాజవరపు గీతారాణి కుమారుడు పార్దును చూసి సిఎం బస్సు ఆపి కిందకు దిగారు. జగన్ ఆ బాలునితో పలకపై అక్షరాలు రాయించారు. జగన్‌ను చూసేందుకు వచ్చిన కర్నూలు జిల్లాకు చెందిన కొండయ్యతో సెల్ఫీ దిగారు. నారాయణపురానికి చెందిన హైకోర్టు న్యాయవాది, వైసిపి లీగల్ సెల్ న్యాయవాది తారకప్రసాద్ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీతారామపురం, నిడమర్రు ఇలా దారి పొడవునా జనాలను పలకరిస్తూ బస్సు దిగి అభివాదం చేస్తూ జగన్ ముందుకు సాగారు.

వైసిపి గూటికి దెందులూరు టిడిపి నేతలు

టిడిపి దెందులూరు నియోజకవర్గ నేతలు ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైసిపిలో చేరారు. టిడిపి నేతలు ఆకుర్తి శేఖర్, గారపాటి వాసు, గౌడ సంఘం నేత మదు గంగాధర్‌లను సిఎం పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పారు. వారి వెంట మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎంఎల్ఎ అబ్బాయచౌదరి, కైకలూరు ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు, ఎంఎల్సి జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు.

గణపవరం: సిఎం రాక కోసం మండలంలో ప్రజలు మండుటెండలో నాలుగు గంటలసేపు నిరీక్షించారు. మధ్యాహ్నం 12:30కి జగన్ నిడమర్రు చేరుకున్నారు. కొల్లేరు రైతులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి అందజేశారు. పెన్షన్ సొమ్ము పెంచాలని కోరుతూ స్థానిక వికలాంగులు వినతిపత్రం అందజేశారు. వెలమపేట వద్ద మహిళల విజ్ఞప్తితో జగన్ బస్సులో నుండి బయటకు వచ్చి మహిళలతో మాట్లాడారు.

ఉండి: జగన్మోహన్‌రెడ్డి రోడ్‌షోకు అభిమానులు, కార్యకర్తల నుంచి అపూర్వ స్పందన లభించింది. జగన్ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తమకు మెరుగైన వైద్యం కోరుతూ వినతిపత్రం అందజేశారు. రోడ్ షోలో కొంతమంది అభిమానులు అత్యుత్సాహం ప్రదర్శించి ఉండి మెయిన్ సెంటర్ లోని టవర్ ఆకారంలో ఉన్న కరెంటు స్తంభం పైకి ఎక్కగా పోలీసులు వారిని కిందకి దిగాల్సిందిగా ఆదేశించారు. అనంతరం మెయిన్ సెంటర్ నుంచి స్థానిక కోట్ల ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకున్నారు. ఈ రోడ్‌షోలో క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి పివిఎల్ నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపాలి

నరసాపురం: వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని ఎంపిడిఒ ఎంవి.రమణారావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రజక, పశువుల చెరువులను కాలువలకు నీరు నిలుపుదల చేసేలోపు నింపాలన్నారు.

అడుగంటిన చెరువులు

(మొదటి పేజీ నుంచి)

పూర్తిస్థాయిలో నీరు చేరే పరిస్థితి లేదు.

నీటిని తాగలేకపోతున్నాం
బొక్కా నరసింహస్వామి, ఎల్ఎన్.పురం

తాగునీటి చెరువులు, ఫిల్టర్‌బెడ్‌లు పసర్ల నీటితో ఉంటున్నాయి. కుళాయిల ద్వారా వస్తున్న నీటిని తాగలేని దుస్థితి. దూరప్రాంతాలకు వెళ్లి నీటి కొనుగోలు చేసి తాగాల్సిన దుస్థితి.

20 రోజులపాటు వంతు ఇవ్వాలి
గేదల జాన్, సర్పంచి, కలవపూడి

ఉప్పుటేరు తీర గ్రామాల్లో అన్నయ్యకోడు కాలువపై ఆధారపడి 10 గ్రామాలున్నాయి. 20 రోజులపాటు వంతువారీ విధానంలో నీరు నింపాలి. ఈ ప్రాంతంలో తాగునీటి చెరువులు అడుగంటాయి. కొన్ని ప్రాంతాల్లో నీటిమట్టాలు తగ్గడంతోపాటు పసర్లతో నిండిన చెరువులున్నాయి. కలెక్టర్ తాగునీటి సమస్య ప్రత్యేక దృష్టి సారించి తాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపుకునే అవకాశం కల్పించాలి. నెలాఖరు వరకు వంతుల్లో నీటిని అందించాలి.

చెరువులు నింపుకోండి
టి.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ, కాళ్ల

తాగునీటి చెరువుల్లో నీటిమట్టాలు తగ్గితే నింపుకోవాలని గ్రామ కార్యదర్శులకు సూచించాం. వెంకయ్య వయ్యేరు, ఉండి కెనాల్, అనాకోడేరు ప్రధాన పంట కాలువల ద్వారా తాగునీటి చెరువులు నింపాలని ఆదేశించాం. పూర్తిస్థాయిలో మంచినీటి చెరువులు నింపాల్సి ఉంటుంది.

20లోగా చెరువులు నింపుకోవాలి
సత్యనారాయణమూర్తి, ఇరిగేషన్ డిఇ, ఉండి

ఉండి కెనాల్, వెంకయ్య వయ్యేరు, పాత వయ్యేరు, ఉండి కెనాల్, జిఅండ్‌వి కాలువలకు వంతుల వారీ విధానంలో కాలువల ద్వారా నీటిని అందిస్తున్నాం. పంట కాలువల్లో కర్ర నాచు పేరుకుపోయింది. దీంతో దిగువకు నీరు సరిగా పారడం లేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పంట కాలువలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నాం. చెరువులకు తాగునీటి అవసరాలకు నీటిని నింపుకోవాలని గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు సూచించాం.

సివిల్స్‌లో మెరిసిన భానుశ్రీ

(మొదటి పేజీ నుంచి)

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ఆయన ప్రోత్సహించారు. ఢిల్లీలో తన తల్లితో ఉంటూ ఓపికతో పట్టు వీడకుండా సివిల్స్ పరీక్షలు రాశారు. తొలి ప్రయత్నంలోనే 198వ ర్యాంకు సాధించారు.

లక్ష్య సాధనకు కొన్ని ఆనందాలకు దూరంగా ఉండాలి
గణేశ్న భానుశ్రీ లక్ష్మీ అన్నపూర్ణ ప్రత్యూష, ఏలూరు డిప్యూటీ కలెక్టర్

తొలి ప్రయత్నమే నాకు 198వ ర్యాంకును తెచ్చింది. ఈ ర్యాంకుతో నేను ఐపిఎస్‌కు ఎంపికయ్యాను. సివిల్స్‌లో ర్యాంకు సాధించాలంటే కొన్నాళ్లు మన ఆనందాలకు దూరంగా ఉండాలి. మన లక్ష్యం వైపే మన చూపు ఉండాలి. మన జ్ఞానాన్ని పెంచుకునే విధంగా అవసరమైన పుస్తకాలు, న్యూస్ పేపర్లలో వచ్చే ఆర్టికల్స్‌ను చదువుతూ ఉండాలి. వీలైనన్నిసార్లు ప్రతి సబ్జెక్టును రివిజన్ చేసుకోవాలి. బట్టీ పట్టి ర్యాంకు సాధిస్తామంటే అది సాధ్యమయ్యే పనికాదు. సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచుకోవాలి. టైమ్ మేనేజ్ మెంట్ నుంచి జనరల్ నాలెడ్జ్ వరకు ప్రతి అంశంలోనూ పట్టు సాధించాలి. సమాధానాలు రాయడం, సాధన చేయడం సులభమైన, అత్యంత విజయవంతమైన సూత్రాల్లో ఒకటి. ఇది రాత వేగాన్ని మెరుగుపరచడమే కాదు. సమాధానం నిర్మాణంలో కూడా సహాయపడుతుంది.

పాత మస్తర్ విధానం కొనసాగించాలి

ప్రజాశక్తి – తాడేపల్లిగూడెం రూరల్

ఉపాధి హామీలో ఎన్ఎంఎంఎస్ యాప్‌ను రద్దు చేసి పాత మస్తర్ విధానాన్ని కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు పేర్కొన్నారు. ఉపాధి పర్యటనలో భాగంగా ఇటుకులగుంటలో మంగళవారం కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి సోమరాజు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ యాప్ సాంకేతిక సమస్యల వల్ల ఇటు కూలీలకు, అటు సిబ్బందికి కూడా శాపంగా మారిందన్నారు. తక్షణం యాప్‌ను రద్దు చేసి పాత మాస్తర్ విధానాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తుంగా లక్ష్మి, చెబోయిన మేరీ మాత, ఎస్.రత్నం, బొట్టు మాణిక్యం, వేముల పద్మ, కె.గంగాభవాని, కట్ట దుర్గ భవాని పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

చిక్కాల రాణి, భర్త సురేష్‌బాబు అను నేను నాయొక్క పాస్‌పోర్టు పోయినది. కవిటం నుండి పెనుగొండ బైక్‌పై వస్తుండగా నాయొక్క పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నంబర్ : N7852341 గల పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అడ్రస్ : చిక్కాల రాణి, భర్త : సురేష్
డోర్ నంబర్ : 9-45, చర్చ్ వీధి, కవిటం,
పోడూరు మండలం, సెల్ : 9963995957

పాస్‌పోర్టులు పోయినవి

కడలి అరుణ భర్త చంటిబాబు అను నేను మా యొక్క పాస్‌పోర్టు పోయినవి ది. 01-06-2022న మా యింటిలో దొంగతనం జరిగినది. వస్తువులతో పాటు మాయొక్క పాస్‌పోర్టులు పోయినవి. కడలి అరుణ పాస్‌పోర్టు నంబర్ : T2659415, కడలి హర్ష శ్రీనాధ్ పాస్‌పోర్టు నంబర్ : T2665450, కడలి హేమవర్షిణి పాస్‌పోర్టు నంబర్ : T2665451 గల ఈ మూడు పాస్‌పోర్టులు పోయినవి. దొంగతనం చేసినవారు ఈ పాస్‌పోర్టులు ఎక్కడైనా పారవేసిన దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు .

అడ్రస్ : కడలి అరుణ ,భర్త : చంటిబాబు
కవిటం లాకు, పోడూరు మండలం
పిన్ : 534338, సెల్ : 6301115092

ప్రకటన
మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 328/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
–వాది
అండ్
సన్నిధిరాజు రామకృష్ణ
–ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
సన్నిధిరాజు రామకృష్ణ, S/o. రామారావు, డో.నెం. 2–37, 4th బ్లాక్, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) – జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25–4–2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3–4–10, జంపావారివీధి,
నరసాపురం–534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16–4–24 ఫోన్: 08814–274628

ప్రకటన
మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 26/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
–వాది
అండ్
తోలేటి పాండురంగారావు అండ్ అనదర్
–ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: తోలేటి పాండురంగారావు, S/o. నర్శింహారావు, డో.నెం. 5–12, 4th బ్లాక్, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: తోలేటి నర్శింహరావు, S/o. సత్యనారాయణ, 4th బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) – జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25–4–2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3–4–10, జంపావారివీధి, నరసాపురం–534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16–4–24 ఫోన్: 08814–274628

ప్రకటన
మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 308/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
–వాది
అండ్
ఆరేపల్లి కృష్ణమోహన్ అండ్ అనదర్
–ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: ఆరేపల్లి కృష్ణమోహన్, S/o. ప్రసాదరావు, డో.నెం. 3–95, 4th బ్లాక్, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: బోళ్ళ సుబ్రహ్మణ్యం, S/o. మాధవరావు, డో.నెం. 133–4, 4th బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) – జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25–4–2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3–4–10, జంపావారివీధి, నరసాపురం–534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16–4–24 ఫోన్: 08814–274628

'న్యాయస్థానంపై మరింత నమ్మకం కలిగింది'

ఆచంట: శిరోమండనం కేసులో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులుకు విశాఖ కోర్టు జైలు శిక్ష విధించటంతో దళితుల ఆత్మగౌరవం మరింత బలపడిందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో దళితులను శిరోమండనం కేసు 28 సంవత్సరాల తర్వాత తీర్పురావటం దళితుల ఆత్మగౌరం మరింత పెరిగేలా చేసిందన్నారు. 1996లో ఐదుగురు దళితులను హింసించడంతోపాటు మరో ఇద్దరుపై శిరోమండనం చేసిన కేసులో దళితులు ఏమాత్రం ప్రలోభాలకు గురి కాకుండా న్యాయ వ్యవస్థపై గౌరవంతో నిలబడ్డారన్నారు. న్యాయస్థానంపై నమ్మకం కలిగేలా నిరూపించారని ఇకనైనా దళితులపై దాడులు చేసే ముందు ఆలోచించాలని లేకపోతే ఇలాగే జరుగుతుందన్నారు.

ముదినేపల్లి: తూర్పు గోదావరి జిల్లాలో ఐదుగురు దళితులను హింసించి, ఇద్దరను శిరోమండనం చేసిన కేసులో విశాఖ ఎస్‌సి, ఎస్‌టి కోర్టు వైసిపి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులతో పాటు పదిమందికి 18 నెలల జైలు శిక్ష, రూ.లక్షన్నర జరిమానా విధించడం శుభ పరిణామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు భూపతి రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండల మాల మహానాడు అధ్యక్షుడు పాగోలు విజయ సాగర్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి హర్షం వ్యక్తం చేశారు.

'ఆటో డ్రైవర్లకు అండగా ఉంటా'

తాడేపల్లిగూడెం: స్వయం ఉపాధితో తమ కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో డ్రైవర్లకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని జనసేన ఎంఎల్‌ఎ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెంలోని బొలిశెట్టి నివాసం వద్ద మంగళవారం పట్టణానికి చెందిన సుమారు 400 మంది ఆటో డ్రైవర్లు బొలిశెట్టి సమక్షంలో జనసేనలోకి చేరారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో విద్యార్థుల సత్తా

పాలకొల్లు: గ్రేడ్ సాధించిన విద్యార్థులు

ప్రజాశక్తి - పాలకొల్లు

ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం విడుదల చేసిన 5వ సెమిస్టర్ ఫలితాల్లో ఛాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు 86 శాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల ఛైర్మన్ కెవిఆర్.నరసింహారావు తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలో 86.33 శాతం ఉత్తీర్ణత సాధించిన కళాశాలలో అతి తక్కువ అని, ఉత్తమ ఫలితాల సాధనలో ఛాంబర్స్ కళాశాల తన విజయకేతనాన్ని ఎగురవేసిందని తెలిపారు.

కళాశాలలో అత్యుత్తమ బోధన, ప్రమాణాలు కొనసాగిస్తూ ఆధునిక సాంకేతిక విధానాలలో విద్యార్థులను తీర్చుదిద్దుటలోను, నూతన విద్యా విధానం-2020 అమలులోను ఛాంబర్స్ కళాశాల ముందంజలో ఉందని కార్యదర్శి కలిదిండి రామరాజు తెలిపారు.

నరసాపురం: ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ డిగ్రీ తృతీయ సంవత్సరం ఐదవ సెమిస్టర్‌లో పట్టణంలోని శ్రీగౌతమి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి ర్యాంకులు, పట్టణ స్థాయి ర్యాంకులు సాధించినట్లు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చినమిల్లి దుర్గాప్రసాద్ తెలిపారు. యూనివర్సిటీ స్థాయిలో, పట్టణ స్థాయిలో అత్యధిక శాతం పాస్ అయ్యారని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

పాలకొల్లు: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పాలకొల్లు డిఎన్‌ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం పాలకొల్లు అగ్నిమాపక అధికారి వై.జానకి రామ్, సిబ్బంది, అగ్నిమాపక శకటంతో పాటు హాజరై ప్రయోగాత్మకంగా విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్, డాక్టర్ రమణ, విద్యార్థినులు పాల్గొన్నారు.

నరసాపురం: అగ్నిప్రమాదాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని నరసాపురం అగ్నిమాపక అధికారి కె.భాస్కర్ రామ్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు పట్టణంలో సన్షైన్ స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

నూజివీడు రూరల్: నూజివీడు నియోజకవర్గంలో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక శాఖ అధికారి విశ్వనాథం తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నూజివీడులో ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా తెలుగు రంగస్థల దినోత్సవం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు కళాపరిషత్ ఆధ్వర్యంలో స్థానిక లజపతిరాయపేటలోని మాంటిస్సోరిస్ స్కూల్‌లో తెలుగు రంగస్థల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళా పరిషత్ అధ్యక్షులు కెవి.కృష్ణవర్మ మాట్లాడుతూ వీరేశలింగం పంతులు జన్మదినాన్ని తెలుగు రంగస్థల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 166/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది
అండ్
కొండేటి నారాయణరావు అండ్ అనదర్
-ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: కొండేటి నారాయణరావు, S/o. వెంకన్న, డో.నెం. 2-27, అదవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డో.నెం. 5-104, అదవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25-4-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారివీధి, నరసాపురం-534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16-4-24 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 236/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది
అండ్
తోలేటి దమయంతి అండ్ అనదర్
-ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: తోలేటి దమయంతి, W/o. సతీష్‌కుమార్, డో.నెం. 3-75, 4th బ్లాక్, గగ్గిపర్రు, అదవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల శ్రీనివాస్, S/o. భాస్కరరావు, 4th బ్లాక్, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25-4-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారివీధి, నరసాపురం-534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16-4-24 ఫోన్: 08814-274628

కూరగాయల పంపిణీ

టి.నరసాపురం: మండలంలోని కృష్ణాపురం గ్రామంలో భూక్యా గోపయ్య సక్రమ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా వేణుగోపాల్ నాయక్ తనయుడు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు చెందిన వృద్ధులు, పేదలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సర్పంచి జరబల పూర్ణయ్య చేతుల మీదుగా కూరగాయలు పంపిణీ చేశారు.

నిండిన మంచినీటి చెరువులు

కలిదిండి: మండలంలో సిబి కెనాల్ ద్వారా వచ్చే మంచినీటితో 70 శాతం పైగానే రక్షిత మంచినీటి చెరువులను నింపడం జరిగిందని ఎంపిడిఒ జి.దినతేజ్ తెలిపారు. మే చివరి వరకు మంచినీటి సమస్య లేకుండా ఆయా గ్రామ పంచాయతీలలోని మంచినీటి చెరువులను నింపడం జరిగిందని, పోల్‌రాజ్ కెనాల్ ద్వారా నాలుగు గ్రామాల మంచి నీటి చెరువులను 30 శాతం పైగానే నింపడం జరిగిందన్నారు.

'కాంగ్రెస్‌తోనే దళితులకు న్యాయం'

చింతలపూడి: కాంగ్రెస్‌లోనే దళితులకు న్యాయం జరుగుతుందని చింతలపూడి ఎంఎల్‌ఎ ఉన్నమట్ల ఎలిజా అన్నారు. లింగపాలెం మండలం ములగలంపాడు గ్రామానికి చెందిన సరిపల్లి పెద్దిరాజు పిలుపుమేర వైసిపికి చెందిన యువకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో గెలుపు దిశగా ప్రయాణం సాగిస్తామన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 346/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది
అండ్
మారిశెట్టి వీరాస్వామి అండ్ అనదర్
-ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: మారిశెట్టి వీరాస్వామి, S/o. అంజమూర్తి, డో.నెం. 4-108, 4th బ్లాక్, గగ్గిపర్రు, అదవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాము, S/o. మోహనరావు, డో.నెం. 4-120, 4th బ్లాకు, గగ్గిపర్రు, అదవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25-4-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారివీధి, నరసాపురం-534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16-4-24 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 30/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది
అండ్
మిద్దే స్వర్ణలీల అండ్ అనదర్
-ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: మిద్దే స్వర్ణ లీల, W/o. సుబ్బయ్య, డో.నెం. 22-5-4, 19th వార్డు, బంగారువారి చెరువు గట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.
D-2: వేముల దుర్గా మల్లేశ్వరి, W/o. చంద్రశేఖర్, డో.నెం. 4-109, 4th బ్లాకు, గగ్గిపర్రు, అదవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25-4-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారివీధి, నరసాపురం-534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16-4-24 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 128/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది
అండ్
కాసాని సరస్వతి అండ్ అనదర్
-ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-2: వేముల లక్ష్మణ, S/o. మోహనరావు, డో.నెం. 4-115, 4th బ్లాక్, గగ్గిపర్రు, అదవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25-4-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారివీధి,
నరసాపురం-534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16-4-24 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 218/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది
అండ్
కొండేటి నారాయణమ్మ అండ్ అనదర్
-ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: కొండేటి నారాయణమ్మ W/o. రామారావు, డో.నెం. 24-15-56, శంభునిపేట, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.
D-2: బోళ్ళ సుబ్రహ్మణ్యం, S/o. మాధవరావు, డో.నెం. 3-75, 4th బ్లాకు, గగ్గిపర్రు, అదవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున **మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో** పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 25-4-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారివీధి, నరసాపురం-534275
నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా
తేది:16-4-24 ఫోన్: 08814-274628

11న జాతీయ లోక్‌అదాలత్

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

మే 11న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమకుమార్ ఆధ్వర్యంలో మే 11న రెండో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నామని వివరించారు. స్థానిక జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం నాలుగు జాతీయ లోక్‌అదాలత్‌లు నిర్వహించాల్సి ఉండగా మే 11న రెండో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో గత జాతీయ లోక్‌అదాలత్‌లో 1760 కేసులు పరిష్కరించామన్నారు. వాహన ప్రమాద కేసులు 164, సివిల్ 198 కేసులను, క్రిమినల్ 1398, ప్రీ లిటిగేషన్ కేసులు 211 పరిష్కరించినట్లు వివరించారు. ఈ రెండో జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లాలో పది మండల న్యాయ సేవాధికార సంస్థల్లోనూ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏలూరుతో కలిసి 11 చోట్ల ఈ జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించినట్లు చెప్పారు. రాజీ కేసులకు సంబంధించిన సందేహాలుంటే న్యాయ సేవాధికార సంస్థ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అవసరమైనచో ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేసి కేసును రాజీ చేస్తామని తెలిపారు. కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రామరాజు

ఉప్పులూరులో నారాయణస్వామి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - ఉండి

రాజకీయ దురంధరులు, మాజీ మంత్రి నారాయణస్వామి లేని లోటు పూడ్చలేనిదని ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు అన్నారు. మంగళవారం యర్రా నారాయణస్వామి ప్రథమ వర్థంతి సందర్భంగా మండలం ఉప్పులూరు గ్రామంలో నారాయణస్వామి విగ్రహాన్ని ఎంఎల్ఎ మంతెన రామరాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణస్వామి యువతకు ఆదర్శప్రాయులన్నారు. గ్రామ సర్పంచి స్థాయి నుంచి రాజ్యసభ స్థాయికి వెళ్లినప్పటికీ ప్రతి ఒక్కరితోనూ ఎంతో హుందాగా వ్యవహరించే వారని గుర్తు చేశారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నారాయణస్వామి విగ్రహానికి తాడేపల్లిగూడెం మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ యెగ్గిన నాగబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ గట్టిం మాణిక్యాలరావు, బివిఆర్ కళాకేంద్రం అధ్యక్షులు బుద్దాల వెంకటరామారావు, పేరిచర్ల ఫౌండేషన్ ఛైర్మన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు మాట్లాడగా హైకోర్టు న్యాయవాది యెలిశెట్టి సోమరాజు, విజయకృష్ణ, చోడగిరి శ్రీనివాస్, దాట్ల పృధ్వీరాజ్ పాల్గొన్నారు.

గోనె సంచులు, లారీలు సకాలంలో పంపండి

జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషాకు రైతుల వినతి

ఉంగుటూరు: ధాన్యం పట్టుబడులకు సరిపడా గోనె సంచులు, లారీల కొరత లేకుండా చూడాలని కైకరం రైతులు కోరారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా మంగళవారం కైకరం రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. తేమశాతం యంత్రాల పనితీరును ఆయన పరిశీలించారు. ఆరబెట్టిన ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించారు. ఆరుదల ధాన్యాన్ని వెనువెంటనే సేకరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఆయన వెంట ఎడిఎ ఉషారాజకుమారి, ఎఒ వెంకటేష్ ఉన్నారు.

మారిన సిఎం జగన్ రాత్రి బస

బుధవారం బస్సు యాత్రకు విరామం - జిల్లాలోనే బసపై పలు ఊహాగానాలు

ప్రజాశక్తి - తణుకు రూరల్

పశ్చిమగోదావరి జిల్లాలో సాగుతున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర భీమవరం బహిరంగ సభ అనంతరం తణుకు మండలం తేతలి జాతీయ రహదారిలో రామభద్ర రైస్‌మిల్లు సమీపానికి మంగళవారం రాత్రి చేరుకుంది.

పెంటపాడు మండలం రావిపాడులో..

జగన్ రాత్రి బస అక్కడే చేశారు. తొలుత షెడ్యూల్ ప్రకారం తూర్పుగోదావరి జిల్లా ఈతకోట వెళ్లాల్సి ఉంది. తణుకు నియోజకవర్గంలో పరిస్థితిని చక్కదిద్దేందుకు జగన్ తేతలిలో బస చేసినట్లు ప్రచారం సాగుతోంది. బుధవారం శ్రీరామనవమి కావడంతో బస్సు యాత్రకు విరామం ప్రకటించారు. దీంతో గురువారం ఉదయం యాత్ర మళ్లీ ప్రారంభం కానుంది. జగన్ బస ఏర్పాట్లను మాజీ ఎఎంసి ఛైర్మన్ చిట్టూరి సుబ్బారావు, తేతలి నాయకులు కోట నాగేశ్వరరావు పర్యవేక్షించారు. వైసిపి సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బలగం సీతారాం ఓ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ, టిడిపి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణను కలిసి సంఘీభావం తెలిపారు. మంత్రి బొత్స సత్యనారాయణకు బలగం సీతారాం బంధువు. కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు సీతారాం దూరంగా ఉంటున్నారు. వైసిపి సీనియర్ నాయకులు మాజీ ఎఎంసి ఛైర్‌పర్సన్ చిట్టూరి సునంద కూడా పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. అసమ్మతితో ఉన్న వైసిపి నాయకులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ బస వద్దకు పిలుస్తారని, బుజ్జగింపులుంటాయని ప్రచారం సాగుతోంది.

గ్రామాల విలీనంతో కూలీలకు ఉపాధి కరువు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం మున్సిపాల్టీలో తాడేరు గ్రామ విలీనం ఆ గ్రామంలోని ఉపాధి కూలీలకు ఉరితాడుగా మారిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు ఇంజేటి శ్రీనివాసు మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. భీమవరం మున్సిపాలిటీలో తాడేరు, చినఅమిరం, కొవ్వాడ అన్నవరం, నరసింహపురం గ్రామాలను విలీన ప్రక్రియ పేరుతో ఈ గ్రామాల్లోని ఉపాధి కూలీల జాబ్‌కార్డులను రద్దు చేసి కూలీలకు పనులు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడేరులోని ఉపాధి కూలీలు ఉపయోగం లేని జాబ్‌కార్డులు తమకు ఎందుకంటూ మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, శ్రీనివాసు మాట్లాడుతూ 2021 మార్చి వరకు పనులు చూపారని, ఆ తర్వాత నుంచి పనులు చూపడం లేదని తెలిపారు. ఇలాగైతే ఆయా గ్రామాల్లో ఉపాధి కూలీలు ఎలా బతకాలని ప్రశ్నించారు. నేటికీ మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియ పూర్తి కాలేదని, అయితే కూలీలకు మాత్రం జాబ్‌కార్డులు రద్దు చేశారని విమర్శించారు. గ్రామం మున్సిపాల్టీలో కలిస్తే ఉపాధి కూలీలుగా లక్షాధికారులుగా మారిపోతారా ఏమిటని నిలదీశారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఉపాధి కూలీల నిరసన


మాట్లాడుతున్న జక్కంశెట్టి సత్యనారాయణ

నిర్వాసితుల సమస్యలపై పోరాడేవారిని గెలిపించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - పోలవరం

నిర్వాసితులు, గిరిజనుల సమస్యలపై నికరంగా పోరాడే వారిని జరగబోయే ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి పిలుపునిచ్చారు. ఆ పార్టీ మండల సమావేశం బొరగం భూచంద్రం అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశ వివరాలను మండల కార్యదర్శి గుడెల్లి వెంకట్రావు పత్రికలకు విడుదల చేశారు. సమావేశంలో రవి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలను పక్కన పెట్టి బిజెపి చంకలో ఆట బొమ్మల్లా మారాయని విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్, విభజన హామీల అమలులో తీరని అన్యాయం చేసిన బిజెపితో టిడిపి, జనసేన జతకట్టడం దారుణమన్నారు. వైసిపి కేంద్రంతో సఖ్యతో పేరుతో తీరని ద్రోహం చేసిందన్నారు. బిజెపితో పాటు ఈ మూడు పార్టీలనూ ఓడించాలని పిలుపునిచ్చారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు తామా బాలరాజు, సముద్రాల సాయికృష్ణ, కొమరం బుజ్జి, గోకూరి కృష్ణ పాల్గొన్నారు.

నన్నయ డిగ్రీ ఫలితాల్లో టాపర్స్ శ్రీ సూర్య విద్యార్థులు

ప్రజాశక్తి - నరసాపురం

ఆదికవి నన్నయ యూనివర్శిటీ డిగ్రీ ఐదో సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక శ్రీ సూర్య కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ ర్యాంకర్స్‌గా నిలిచారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో ఎంపిసి విభాగంలో జి.కావ్య 9.7, డి.దీప్తి 9.5 ఎల్.రమాదేవి, ఎల్.లక్ష్మీదుర్గ 9.3 గ్రేడ్ పాయింట్స్‌తో యూనివర్సిటీ ర్యాంకర్లుగా నిలిచారు. ఎంపిసిఎస్ విభాగంలో డి.హారిక 9.8, కె.లక్ష్మీభవాని 9.6, కె.కావేరి 9.6, ఇపి.నాగ శరణ్య, డి.దేవి అమృతవల్లి 9.4 గ్రేడ్ పాయింట్స్‌తో యూనివర్సిటీ టాపర్స్‌గా నిలిచారు. బికాం విభాగంలో బి.ప్రవల్లిక 9.4, కె.సౌమ్య 9.2, ఎం.సాహితీ, ఎం.నవ్య 9 గ్రేడ్ పాయింట్స్‌తో యూనివర్సిటీ టాపర్స్‌గా నిలిచారు. బిజెడ్‌సి విభాగంలో పి.గౌతమి, ఎస్.వాణి 9.1 గ్రేడ్ పాయింట్స్‌తో యూనివర్సిటీ టాపర్స్‌గా నిలిచారు. అత్యధిక ఉత్తీర్ణతాశాతంతోపాటు అన్ని విభాగాల్లో 52 మంది విద్యార్థులు 9 గ్రేడ్ పాయింట్స్‌పైగా సాధించారు. ర్యాంకర్లుగా నిలిచిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ ఘంటసాల సూర్యనారాయణ, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.బ్రహ్మాజీ పుష్పగుచ్ఛాలతో అభినందించారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ ప్రతి యూనివర్సిటీ పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ టాపర్స్‌గా నిలవడం అనేది పరిపాటిగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ అడ్వయిజర్స్ బి.రామచంద్రరెడ్డి, డాక్టర్ ఎఆర్ఎస్.కుమార్, డాక్టర్ కె.జానకీరామ్, డాక్టర్ ఫాజల్, ఎం.శ్రీనివాస్, కె.వంశీకిరణ్, ఎ.శివాజీ, కళాశాల ప్రిన్సిపల్ పి.పుల్లారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.


విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు, పాలకవర్గం

వాలంటీర్ల రాజీనామాల పరంపర

ప్రజాశక్తి - ఆకివీడు

మండలంలో మొత్తం 171 మంది వాలంటీర్లు ఇప్పటి వరకు రాజీనామాలు చేసినట్లు ఎంపిడిఒ యద్దనపూడి రామకృష్ణ తెలిపారు. ఒక ఆకివీడు పట్టణంలోని నాలుగు సచివాలయాల పరిధిలోని 129 మందిలో 111 మంది సోమవారం రాత్రి వరకు రాజీనామాలు సమర్పించారని తెలిపారు. మండలంలోని దుంపగడప, చినకాపవరం, సిద్దాపురం, చెరుకుమిల్లి గ్రామాల్లో 79 మంది వాలంటీర్లు ఉండగా వారిలో ఇప్పటి వరకు 60 మంది రాజీనామా ఇచ్చినట్లు చెప్పారు. మొత్తం నాలుగు గ్రామాలు, మండల కేంద్రం ఆకివీడు పట్టణంతో కలిపి ఉన్న 208 మందిలో 171 మంది రాజీనామా చేశారని చెప్పారు.

ముసునూరు: వాలంటీర్లు పలువురు రాజీనామా చేశారని ఎంపిడిఒ చాగంటి పద్మావతిదేవి తెలిపారు. మండలంలోని వేల్పుచర్లకు చెందిన ఆరుగురు వాలంటీర్లు, కాట్రేనిపాడుకు చెందిన ఒకరు, సూరేపల్లికి ఒకరు, ముసునూరుకు చెందిన నలుగురు తమ రాజీనామా పత్రాలు అందజేశారన్నారు.

నరసాపురం: మండలంలోని కొప్పర్రు-1 సచివాలయంలో 11 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ ఎంవి.రమణరావు తెలిపారు. వ్యక్తిగత కారణాలు రీత్యా వీరు రాజీనామా చేసినట్లు చెప్పారు.

వేట నిషేధ సమయంలో భృతి రూ.30 వేలు ఇవ్వాలి

మత్స్య శాఖాధికారికి కాంగ్రెస్ నేతల వినతి

ప్రజాశక్తి - నరసాపురం

వేట నిషేద సమయంలో సముద్రంలో వేట సాగించే మత్స్యకారులకు భృతి రూ.30 వేలు ఇవ్వాలని కాంగ్రెస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు మోకా చిన శ్రీనివాస్ అన్నారు. మత్స్యకారులకు భృతి పెంచాలని కోరుతూ కాంగ్రెస్ నేతలు మంగళవారం పట్టణంలోని మత్స్య శాఖ కార్యాలయంలో ఫీల్డ్ మేనేజర్ ఎ.నాగేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 61 రోజులు వేట నిషేధ సమయంలో అందించే జీవనభృతి మత్స్యకారులకు సరిపోవడం లేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో వారి జీవన వ్యయం కూడా పెరిగిందని, దీంతో మత్స్యకారుల బతుకు బండి కష్టమైపోతుందన్నారు. ప్రభుత్వం స్పందించి నెలకు రూ.15 వేలు చొప్పున రెండు నెలలకు భృతి రూ.30 వేలు అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సోడదాసి శ్రీధర్, ప్రభాకర్, ధనుంజయ పాల్గొన్నారు.

ఎన్‌డిఎదే అధికారం

తోట సీతారామలక్ష్మి

భీమవరం రూరల్: టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, టిడిపి సీనియర్ నాయకులు మెంటే గోపి, ఎద్దు ఏసుపాదం, బాతు నరేష్ సమక్షంలో పట్టణంలోని రెండో వార్డు నుండి గెడ్డం నరసింహులు 60 మంది అనుచరులు మంగళవారం టిడిపిలో చేరారు. వారికి టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కోడికత్తి, రాయి డ్రామాలతో ప్రజల సానుభూతి పొందాలని జగన్ చూస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారని తెఇపారు. జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కూటమికి అధికారం ఇవ్వనున్నారని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, మాజీ వైస్ ఛైర్మన్ మెంటే గోపి మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు, గూడూరి సుబ్బారావు, వార్డు కమిటీ అధ్యక్షుడు బాతు నరేష్ పాల్గొన్నారు.